NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2012

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours | 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 10 pages.
2. Read the instruction to each question carefully.
3. Answer all sections.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Strike off all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2012 

# 1. వ భాగము

## 1.1 వ్యాసం

ఈ క్రింది ఇచ్చిన వాటిలో మీకు నచ్చిన దానిని ఎన్నుకొని దాదాపు 100 - 150 పదములు ఉండేటట్లు వ్రాయండి.

1.1.1 **కుటుంబం ఒక సామాజిక సంస్థ. ఇందులోని సభ్యులమధ్య ఒక ప్రత్యేకమైన సంబంధం ఉంది. అదే రక్త సంబంధం. తల్లి, తండ్రి, తాత, అత్త, మామ మొదలైన బంధువులు కుటుంబం లో రక్త సంబంధంచేత కలుపబడు తున్నారు. కుటుంబం ఒక చిన్న సంఘం. ఇతర సామాజిక సమూహాలకు దీనికిగల ఒక తేడా ఏమంటే కుటుంబంలోని వ్యక్తుల మధ్య ప్రేమ, సానుభూతి ఎక్కువగా ఉంటాయి. ఆహారంకోసం, దుస్తులకోసం, రక్షణకోసం పిల్లలు పెద్దవారయ్యేవరకు కుటుంబంలోని పెద్దలపై ఆధారపడి ఉంటారు.**

దీని క్రింద మీ కుటుంబం కోసం వ్రాయండి.

IEB Copyright © 2012

లేక

1.1.2 ఈ కథ వ్రాయండి :





(a) ______________ (b) ______________ (c) ______________





(d) ______________ (e) ______________ (f) ______________





(g) ______________ (h) ______________ (i) ______________




(j) ______________ (k) ______________

లేక

1.1.3 ఈ పటం గమనించండి. ఇందులో కన్నుభాగాలు చూపబడ్డాయి. కంటిలో భాగాల పేర్లు చెప్పగలవా !



కన్ను-భాగాలు

కన్ను చాలా నున్నితమైన అవయవం. దీన్ని జాగ్రత్తగా సంరక్షించుకోవాలి. అందుకోసం మనం ఏం చెయ్యాలి?

ఇప్పుడు కన్నుకోసం ఏమైన వ్రాయండి.

**[30]**

## 2. వ భాగము

### 2.1 ఉత్తరము

ఈ క్రింది ఇచ్చిన 2 ఉత్తరములలో ఒక దానిని ఎన్నుకొని 3/4 పేజీ వచేటట్లు వ్రాయండి :

2.1.1 మీ తాతగారు ఒక బెంగళూర ఆసుపత్రిలో వున్నాడు. నీవు మీ తాతగారికి మీ చెల్లి పెండ్లి గురించి ఒక ఉత్తరము వ్రాయి.

లేక

2.1.2 నీ తమ్ముడు కాలేజ్‌లో చదువుతున్నాడు. అతడు ఎలా వున్నాడూ, చదువు ఎల జరుగుతుందో, ఎప్పుడు సెలవు, ఎప్పుడు ఇంటికి వస్తాడో, ఒక ఉత్తరములో ఇవంత అడుగు.

**[30]**

3. **వ భాగము**

ఈ క్రింది ఇచ్చిన "అప్పు పత్రం ఆరడుగులా?" కథ గురించి చదివి దానిని ⅓ వంతుకు తగ్గించి వ్రాయండి.

## అప్పు పత్రం ఆరడుగులా?

ఒకరోజు మరొక చిత్రమైన ఫిర్యాదు రామన్న బుద్ధికుశలతకు పరీక్షలాగ వచ్చింది. ఇద్దరు రైతులు రామన్నగారి సన్నిధికి వచ్చారు. "ఓ రోజున ఈ సోమయ్యకు **500** వరహాలు ఋణం కావాలంటే ఇచ్చాను. కాని నేను బాకీ చెల్లుపెట్టమని అడగ్గా-ఋణపత్రం చింపేసి బాకీ లేదని నన్ను వెళ్లగొట్టించాడు" అని ఫిర్యాదు వినిపించాడు వారిలో ఒక రైతు.

రెండోవాడు అదంతా అబద్ధమని, అప్పు చేయనపుడు పత్రం చింపడమేమిటి? అని కొట్టి పారేశాడు.

ఇద్దరి వాదప్రతివాదాలూ విన్నమీదట వచ్చేవారం తీర్పు చెప్తానని పంపించేసి, గూఢచారులను పిలిచి, ఆ ఇద్దరు రైతుల గురించిన వివరాలు రాబట్టాడు. ఋణదాత మంచివాడేననీ-ఋణగ్రహీతకే మోసగుణం ఉందనీ గూఢచారులు తెచ్చిన వివరాల సారాంశం. ఋణపత్రం చింపేసిన మాట నిజమే కావచ్చునన్న ఊహకు దీనితో బలం చేకూరింది మర్యాదరామన్నకు.

ఋణగ్రహీతకు బుద్ధి చెప్పడానికి ఋణదాతని రహస్యంగా పిలిచి, తీర్పు చెప్పేరోజున నేను ఋణపత్రం ఎంత పొడుగు ఉంది? అని అడుగుతాను. నువ్వు ఆరడుగులు అని చెప్పు. తర్వాత అంశం నేను చూసుకుంటాను" అన్నాడు.

IEB Copyright © 2012

రామన్న పట్ల అపారగౌరవంతో "సరే" అన్నాడా ఋణదాత.

తీర్పు చెప్పే రోజున అదే అడిగాడు. రామన్న చెప్పమన్నట్లే చెప్పాడా రైతు. రెండో రైతు "పచ్చి అబద్ధం. ఆరంగుళాల అప్పు పత్రమే కదా నేను చింపింది. ఆరడుగులు అంటావేం" అనేసి నాలిక్కరుచుకున్నాడు.

ఎందుకంటే – వారం క్రితం 'అప్పే చేయనపుడు పత్రం చింపడమేమిటని' తానే అనుకున్నాడు.



రైతు నుండి నిజం రాబట్టి తీర్పు చెపుతున్న రామన్న

"దొరికావు. ఇక బుకాయించకు. న్యాయపీఠం దగ్గర ఇప్పుడు నువ్వు చెప్పినదాన్ని బట్టి అప్పుచేసినట్లూ – పత్రం చింపినట్లూ కూడ నువ్వే ఒప్పుకున్నావు. సరిగ్గా అప్పు తీర్చేయడం మంచిది. లేదా శిక్ష తప్పదు" అంటూ రామన్న ఉరిమేసరికి, దారికొచ్చాడా రెండోరైతు తప్పు క్షమించమని ప్రాధేయపడుతూ.

**[20]**

## 4. వ భాగము

“ధర్మ ఘంట” కథను చదివి ఈ క్రింద ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :




# ధర్మఘంట

పూర్వము ఇటలీ దేశములో అత్రీ అను ఒక పురము ఉండెను. దానిని పాలించుటకు ఒక సభ ఉండెను. ఒకప్పుడు ఆ పురపాలక సభకు ఏంటోనియో అను ఆయన అధ్యక్షుడుగా ఉండెను. ఆయన ఆ పురమును శ్రద్ధగా న్యాయముగా పాలించుచుండెను.

నగరమునకు మధ్యనున్న మైదానములో ఆయన ఒక ధర్మ ఘంట వేయించెను. ఎవరికైనను ఏదేని అన్యాయము జరిగినప్పుడు వారు ఆ ఘంట మ్రోగించిన చాలును. ఆ మ్రోత వినగానే న్యాయాధికారి వచ్చి ఘంట మ్రోగించినవారికి జరిగిన అన్యాయమును గురించి విచారించెడివాడు.

ఒకనాడు ఒక బక్క గుఱ్ఱము ఆకలితో అత్రీ నగర వీధులలో తిరుగుచుండెను. ఆ వీధులలో దానికి తినుటకు ఏమియు దొరకలేదు. తుదకు ఆ గుఱ్ఱము, తిరుగుచు తిరుగుచు ధర్మఘంట సమీపమునకు వచ్చెను. దాని త్రాటి చివరికుచ్చును చూచి గడ్డిపరకలు అనుకొని తినుటకు నోటపట్టిలాగెను. లాగగానే ఘంట మ్రోగెను. వెంటనే న్యాయాధికారి వచ్చెను. ఆయన వచ్చునప్పటికి గుఱ్ఱము త్రాటిని లాగుచునే ఉండెను. అదిచూచి ఆయన ఆశ్చర్యపడి కొంతసేపు ఆలోచించెను. గుఱ్ఱము త్రాడులాగుటకు గల కారణమును సరిగా ఊహించి తనలో ఇట్లు అనుకొనెను. ‘‘ఈ బక్క గుఱ్ఱమునకు కావలసినది ఆహారముకదా. దీని యజమానుడే దీనికి ఆహారము పెట్టవలెను. ఇది వయసులోనున్నంత

IEB Copyright © 2012

కాలము దీనిచేత పనిచేయించుకొని ముసలి తనములో దీనికి తిండిపెట్టక కడుపు మాడ్చి ఊరి వెంట వదలినాడు. కావున అతడే ఈ గుఱ్ఱమునకు అన్యాయము చేసినవాడు.''

ఈ ఆలోచనతో ఆయన నౌకరును పంపి గుఱ్ఱముయొక్క యజమానుని పిలిపించి గుఱ్ఱమునకు అన్యాయము చేయుచున్నందుకు ఆయనను చీవాట్లుపెట్టెను. అతడును తానుచేసిన తప్పుపనికి సిగ్గుపడి ఇకముందు గుఱ్ఱమును చక్కగా మేపుటకు మాటయిచ్చి గుఱ్ఱమును ఇంటికి తోలుకొనిపోయెను.



## ప్రశ్నలు

4.1 ఆత్రీ అను పురము ఎక్కడ ఉండెను ? (2)

4.2 ఈ కథ పేరు ఏమి ? (2)

4.3 పురపాలక సభ అధ్యక్షుని పేరు ఏమి ? (2)

4.4 ధర్మఘంటను ఎక్కడ వేయించెను ? (2)

4.5 ఎవరికైన అన్యాయము జరిగిన, ఘంటను ఏమి చేయుదురు? (2)

4.6 ఒకనాడు ఒక బక్కగుఱ్ఱము ఎందువలన ఆత్రీనగరం
వీధులలో తిరుగుచుండెను ? (2)

4.7 గుఱ్ఱము దేనిని చూచి గడ్డి పరక అని అనుకొనెను? (2)

4.8 గుఱ్ఱము ఘంట త్రాటిని నోటుపట్టుకొని లాగినప్పుడు
ఎవరు వచ్చెను ? (2)

4.9 అన్యాయాధికా నౌకరును పిలిచి ఏమని చెప్పెను? (2)

4.10 చివరకు గుఱ్ఱపు యజమాని ఏమి చేసెను ? (2)
**[20]**

**Total: 100 marks**

IEB Copyright © 2012